యుద్ధోన్మాదం ఎవరిలో తలెత్తినా చేటు తెచ్చేది ముందుగా అమాయకుల ప్రాణాలకే. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో 3లక్షల మంది సైనికులు, 15వేల మంది పౌరులు, భారత్,పాక్ యుద్ధంలో 72మంది, తాజాగా ఇరాన్ ఇజ్రాయెల్ సమరంలో 663 మంది బలైపోయారు. వీళ్లంతా అమాయకులే. ఆయా దేశాల అధినేతల అహంకారానికి కానీ, అభిలాషలకు గానీ ఆకాంక్షలకు గానీ వీరు భాగస్వాములు కాదు. ఏదో పొట్టకూటి కోసం ప్రాణాలకు తెగించి అమరవీరులైనవారూ ఉన్నారు. సామాన్య జనం కూడా ఉన్నారు. ముప్పు మీదకొచ్చాక తప్పించుకోవడం ఎవరి తరమూకాదు. అసువులు బాయడమే చివరకు జరిగేది. భారత్‌ను తన చేతిలో పెట్టుకోవాలని ప్రయత్నించిన ట్రంప్‌కు పెత్తనం దొరకలేదు కనుక ఈ రెండు దేశాలనూ వారి కర్మకు వారినొదిలేశారు. ఎంతో మొనగాడి దేశంగా చెప్పుకున్న అగ్రరాజ్యం అమెరికా అధినేతగా ట్రంప్ దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెద్దన్న పాత్ర వహించాల్సి ఉండగా, కొన్ని దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, కొన్ని దేశాలతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడం, కొన్ని దేశాలను మిత్రులుగా భావించి వారితో సన్నిహితంగా ఉండడం చేయాలి. కానీ ట్రంప్ మాత్రం కొన్ని దేశాలపై పూర్తి ఆధిపత్యం కావాలని కోరుకుంటున్నారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దేశం పనుపున ఇరాన్ ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్యకు కృషి చేయాల్సి ఉండగా ఇజ్రాయెల్ తరపున నేడో రేపో ఇరాన్‌ను అదరకొట్టనున్నారు. ఇరాన్ గగనతలం పూర్తిగా తమ ఆధీనంలో ఉన్నట్లు ట్రంప్ అత్యుత్సాహంగా ప్రకటన చేసేశారు. దీంతో ఇరాన్ ప్రజల ఆందోళన అంతా ఇంతా కాదు. ముందుగా ఎవరు ఎవరి మీద పైచేయి సాధించినా అమెరికాకు వచ్చే ప్రమాదమేమీ లేదు. ఇజ్రాయెల్ అమెరికాతో అంటకాగినా ఇప్పటికిప్పుడు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య మంటలు రేపేందుకు అమెరికా ప్రయత్నించడం ఏమీబాగో లేదు. ఏకంగా ఇరాన్‌ను లొంగదీసుకునేందుకే అమెరికా నేరుగా యుద్ధరంగంలోకి తరలి వచ్చింది. పశ్చిమాసియాలో అమెరికా తన బలగాలను మోహరిస్తోందంటే ప్రపంచవ్యాప్తంగా కలకలం మొదలైంది. యుద్ధ సన్నాహాలు చేస్తున్న విషయం నిజమేనని అమెరికా రక్షణ మంత్రి పీట్‌హెగ్ సెత్ ధృవీకరించారు కూడా. వ్యూహాత్మక ప్రదేశాలకు అదనంగా ఫైటర్‌జెట్లు, రీఫ్యూయెలింగ్ ట్యాంకర్లు, యుద్ధనౌకలను ఇరాన్‌వైపుకు పంపిస్తోంది. అంటే ఇరాన్ అధ్యక్షుడు ఖోమినీని అంతం చేసే పనికి ట్రంప్ కంకణం కట్టుకున్నారు. కాగా ఇరాన్‌కు ఇంకా కలిసొచ్చేకాలం రాలేదు. ఇరాన్‌కు మిత్రులుగా భావించే ఏ సంస్థా నేరుగా మద్దతు ఇవ్వగలిగిన పరిస్థితిలో లేదు. బలమైన మిత్రదేశాలుగా పేర్కొనబడే రష్యా, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాలు ఇరాన్‌పై తమ వైఖరి వెల్లడించడానికి సమయం తీసుకుంటున్నారు. ఇరాన్ నుంచి భారీగా చమురును స్వీకరించే చైనా ఎందుకో మౌనంగా ఉంది. ఆర్థిక సహాయం ఇస్తుందేమో తప్ప ఆయుధ సంపత్తిని సమకూర్చలేకపోయింది. రేపోమాపో ఇరాన్ నుంచి చమురు సరఫరా జరిగే తావులు, బావులను మూసేస్తే అప్పుడు ప్రపంచ దేశాలే తలకిందులయ్యే పరిస్థితి ఏర్పడనుంది. ఇరాన్ ఇతర దేశాలకిస్తున్న చమురు రవాణా ఆగిపోతే అన్ని దేశాల్లోనూ చమురు ధరలు పెరిగిపోతాయన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. 33 కిలో మీటర్ల వెడల్పు ఉండే 'హర్మూజ్ జలసంధి చమురు రవాణాకు అత్యంత కీలకం. దానిని మూసివేస్తే ప్రపంచానికి సరఫరా అయ్యే చమురులో దాదాపు 25 శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే ఇతర దేశాలకు వెళ్తుందని అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ వెల్లడిస్తోంది. ఈ జలసంధి దాదాపు అన్ని చమురు రవాణా చేసే దేశాల నుంచి చమురు అవసరమైన దేశాలకు సంధి మార్గం. దీన్నే మూసేస్తే 'చమురు గతి ఇంతే'లే! అని ఆందోళన పడాల్సిందే. ఈ హర్మూజ్ జలసంధిని మూసివేయడానికి ఇరాన్ పార్లమెంటు ఆమోదం ఉంది. ఏ క్షణంలోనైనా ఇరాన్ కఠిన నిర్ణయం తీసుకుంటే..చమురు రాక, వచ్చేదారి లేక భారత్‌తోసహా అనేక దేశాలు ఇక్కట్ల బారినపడతాయి. భారత్, పాక్‌ల మధ్యకాల్పుల విరమణ తానే చేసానంటూ డంబాలు పలికినట్రంప్ ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్య ఎందుకు చేయలేకపోతున్నారు. అహంకారమా? యుద్ధోన్మాదమా? ఆయుధ వ్యాపారం కోసమా? అన్నది ఇప్పుడు లోకవ్యాప్తంగా చర్చనడుస్తోంది. ఇదే సందర్భంలో ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య జరుగుతున్నదాడుల్లో వేలాది మంది సమాన్యుల ప్రాణాలు కోల్పోవడం ఎందరినో బాధిస్తోంది. అణుదాడికి ముందుకు ఊరకకుండా అమెరికాయే అన్ని దేశాలనూ తమాయించుకునేలా వ్యవహరిస్తోందని అందరూ అనుకుంటారు. సుద్దులు చెప్పే అమెరికాయే ఇరాన్‌పై యుద్ధసన్నాహాలు చేసుకోవడం దేశాలు విస్మయం చెందుతున్నాయి. ఇరాన్ ప్రజలెవరికీ తాము ఇతర దేశాలతో యుద్ధం చేయడం కానీ ఇతర దేశాలు తమపై దాడులు చేయడాన్ని స్వాగతించడం లేదు. అయినా జరుగరానిదేదో జరిగిపోతోంది. యుద్ధ భూమిలోకి అమెరికా దిగితే తామే మీ చేతులు ముడుచుకొని కూర్చోబోమని ఇరాన్ శ్రేయోభిలాషిగా రష్యా అధ్యకుడు పుతిన్ హెచ్చరించారు. ఇరాన్‌లో అణురియాక్టర్‌ను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. యురేనియం ఉతనపతినత కూడదనే అరాక్‌రియాక్టర్‌ను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌లోని దవాఖానాలను,నివాస భవనాలపై ఇరాన్ దాడులు చేయడం, యుద్ధ నేరమని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఇలా యుద్ధలక్ష్యాలేమిటో నిర్దిష్టంగా లేకుండానే జరుగుతున్న దాడులను ఏ సభ్య దేశమూ హర్షించలేకపోతోంది.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ అభివృద్ధి చెందలేడు.



డబ్ల్యు.ఎమర్సన్

# అడవులతోపాటు కనుమరుగవుతున్న వన్యప్రాణులు!

**ఇటు పోలీసులు, అటు స్మగ్లర్లు వారి వెనుక ఉన్న కొందరు రాజకీయ నాయకులు పదఘట్టనలతో నలమల శేషాచలం అడవులు అతలాకుతలం అవడం తరచుగా జరుగుతున్నది. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు ఆ ప్రాంతాల్లో స్థావరాలు లేకుండాపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరుగుతున్న పోరుతో ఈ వన్యప్రాణులకు అడవుల్లో నివసించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి.దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల్లో వేట నిరాటకంగా జరుగుతున్నది. ఒకప్పుడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా రూపాంతరం చెందింది.**

దామెర్ల సాయిబాబ

అటవీ రక్షణకు వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నాం, అడవులను ధ్వంసం చేసేవారిపై ఉక్కుపాదం మోపి అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాలపాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది.యేటా దేశవ్యాప్తంగా వందలాది ఎకరాల అడవులు కనుమరుగైపోతున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలున్నా ప్రయోజనం లేకుండాపోతున్నది. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకు పరిమితి కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తాజాగా గత నెలలో ఒక పెద్దపులి స్మగ్లర్ల ఉచ్చులోపడి ప్రాణాలు వదిలింది. ఇలా పులి స్మగ్లర్ల కాటుకు బలికావడం ఇది మొదటి సారి కాదు చివరిదీ కూడా కాదు. అడవుల్లో ఆహారందొరకక జనవాసాల్లోకి చొచ్చుకు వస్తున్నాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల, దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. దీంతో ఈ అటవీ సంపదతతోపాటు వాటిఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న వన్యప్రాణులు వేటగాళ్ల నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇటీవల పులులు, ఎలుగుబంట్లు, అడవిపందులు, కొండముచ్చులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి.శ్రీకాకుళం, విజయనగరం, తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకువస్తున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగుచేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేయడంతో కరెంటు తీగలుపెట్టో, లేక పురుగు మందులతోనో వాటిని హతమార్చే ప్రయత్నాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నిత్యంవేట కొనసాగుతున్నది. ఇకఅరుదైన ఎర్రచందనం వృక్షసంపదను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకునేందుకు కడప, చిత్తూరు, నెల్లూరు,తదితర జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలను లెక్కచేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లో, వెలిగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. ప్రపంచంలో ఇంకెక్కడ ఈ అరుదైన వృక్షాలు పెరగడం లేదు.పెరిగినా ఆశించిన స్థాయిలో నాణ్యత ఉండడంలేదు. అందుకు కారణం ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కొనుగొనలేకపోయారు. గతంలో ఒకసారి బ్రిటిష్ పాలకులు ఇంగ్లాండుకు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. మరెక్కడా దొరక్కపోవడం, ఆంధ్రప్రదేశ్ నుంచి వీటిని తరలించకుపోవడం పెరగడంతో ఈ అరుదైన వృక్షసందను కాపాడేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసీఎస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతులపై నిషేధం అమలులోకివచ్చింది.అయినా ఆనాటి నుంచి ఏదో ఒకరూపంలో విదేశాలకు ఎగుమతి అవు తూనే ఉంది. సముద్రమార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తవ్యూహాలు అనుసరిస్తూనేఉన్నారు. రోడ్డుమార్గం ద్వారా కూడా ఈ అక్రమరవాణా సాగిస్తున్నారు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును సమయం చూసి నేపాల్‌కు తరలించి అక్కడ నుంచి చైనాకు

ఒక్క మాట

చేరవేస్తున్నారు. మిజోరం, మణిపూర్ రాష్ట్రాలు అక్రమ రవాణాకు అడ్డాగా మారిపోయాయి. మొన్న ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రతను కట్టుదిట్టం చేసింది. పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మందికిపైగా కూలీలు చనిపోయారు. ఈ కూలీల వెనుక ఉన్న పాత్రధారుల కోసం కూడా పోలీసులు గాలింపులు అప్పట్లో చేపట్టినా అంతగా ఫలితం లేకుండాపోయింది. ఇటు పోలీసులు, అటు స్మగ్లర్లు వారి వెనుక ఉన్న కొందరు రాజకీయ నాయకులు పదఘటనలతో నల్లమల శేషాచలం అడవులు అతలాకుతలం అవడం తరచుగా జరుగుతున్నది. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు ఆ ప్రాంతాల్లో స్థావరాలు లేకుండాపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరుగుతున్న పోరుతో ఈ వన్యప్రాణులకు అడవుల్లో నివసించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి.దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల్లో వేట నిరాటంకంగా జరుగుతున్నది. ఒకప్పుడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా రూపాంతరం చెందింది. ఆదిమానవుని జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలిని తీర్చుకోవడానికి ఆనాటి ఆది మానవుడు వేటాడేవారని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమప్రతిష్ట కోసం కొనసాగించారు. పులులనువేటాడి చంపితే ఎంతో గౌరవప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులతో నాటు పద్ధతులతో పులిని వేటాడటం సామాన్యమైన విషయం కాదు. ఎంతో రిస్క్ ఉంటుంది. ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు.పులి అడుగుల గుర్తులను బట్టి మంచినీటి స్థావరాల వద్ద కొద్దిరోజులు మాటు వేసి మట్టుపెట్టేవారు. 1526 నుంచి 1857వరకు వేట జోరుగా సాగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి బ్రిటిష్ వారితోపాటు తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారులు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్నిపులులు వేటాడింది సగర్వంగా ప్రకటించుకునేవారు. వాటి తలలను వాకిలిముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్ చేయించేవారు. తాము సాగించిన వేటలో మృతిచెందిన పులుల దేహాలతో ఫొటోలు తీయించుకొని ప్రదర్శించుకునేవారు. ఇప్పటికీ కొందరు ఇళ్లల్లో ఫొటోలు దర్శనమిస్తాయి. దీనికితోడు గోర్లు, చర్మం తదితర పులి అవయవాలకు డిమాండ్ పెరిగి అమ్మకాలు ఆరంభమయ్యాయి. దీంతో విచ్చలవిడిగా వేట కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలు ఉన్న పులుల సంఖ్య1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం వద్ద ఒకప్రాజెక్టు ప్రారంభమైంది. ఒక పక్క పులుల పెంపుదలకు కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నా మరొకపక్క వాటి వధ కూడా అంతకురెట్టింపు స్థాయిలో జరుగుతున్నదేమోననిపిస్తున్నది. మొన్న ఆసిఫాబాద్ జిల్లాలో తిరుగుతున్న కె-8అనే ఆడపులి పెంచికల్‌పేట మండలం ఆగర్‌గూడ గ్రామం సమీపంలోని పాత చిచ్చాల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు అమర్చిన విద్యుత్ తీగలకు మృత్యువాతపడింది. దాన్ని స్మగ్లర్లు రెండువందల మీటర్లవరకు మోసుకువెళ్లి చర్మం, గోళ్ల తదితర విలువైన శరీర బాగాలను తీసుకొని మిగిలిన వాటిని భూమిలో పాతిపెట్టిన విషయం అటవీ అధికారులకు సమాచారం అందడంతో గతనెల పదహారున ఆ ప్రాంతానికి వెళ్లి పులిని పాతిపెట్టిన స్థలాన్ని గుర్తించి,శరీరభాగాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత వారంలో మరొక చిరుతపులి కర్నూలు జిల్లాలో పొలంలో పడిపోయి ఉంది. అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్న విషయం అటవీశాఖ అధికారులకు తెలియడంతో దాన్ని తరలించి చికిత్స అందిస్తున్నారు. దానిపై కూడా విషప్రయోగం జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కపక్క అడవులు తగ్గిపోతున్నాయి. మరొకపక్క విజృంభించిన విషప్రయోగాలతోనో, విద్యుత్ కంచెలతోనో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా అన్నిస్థాయిలో ప్రయత్నాలు జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి. ●

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రతకు పెద్ద పీట వేయాలి!

బి.మధుపాళి

మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను,మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ అసుపత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయాలుగా మారుతూ రోగులకు ఆ వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద, బిక్కి, నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు,వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని, వార్డులలో గాని ఎక్కడైనా పెద్దపెద్ద రంధ్రాలు వుంటే తక్షణమే వాటినిపూడ్చి మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు, ఎలుకలు,దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు, నిరుపేదలకు ఓ దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారిపట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అంటారే అలా ఆనారోగ్యంపాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము,ధూళి పేరుకు పోకుండా, విష పురుగులు,తేళ్ల వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిన తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై ఎంతైనా వుంది. నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఒక రక్షణ కవచంలా ఉండాలి కాని, భయభ్రాంతులు కలిగించేలా చెత్త, చెదారంతో, అపరిశుభ్రతకు కేర్ ఆఫ్‌అడ్రస్‌గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు.ఇలా అపరిశుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు మన ప్రభుత్వ ఆసుపత్రులు మారితే పేద, నిరుపేద రోగులకు వచ్చిన జబ్బు మాట దేవుడెరుగు లేని కొత్త జబ్బులు కొని తెచ్చుకున్న వారవుతారు. కాబట్టి ప్రభుత్వ దవఖానకు వచ్చేరోగులకు మెరుగైన వైద్యం చేసి వారి జబ్బు నయం అయ్యేలా చూడాలి. కానీ వారికి సకాలంలో వైద్యం అందించకుండా వారికి వచ్చినజబ్బు మరింత ముదిరిపోయేలా,వారిని మరింతగా శిక్షించేలా బాధపెట్టేలా వైద్యం ఉండకూడదు. ●

# ప్రజావాక్కు



## తూకాలలో మోసాలు ఆగేదెలా

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్, చికెన్,మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీమోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారుపెట్టేతూకం బాట్లు కిలో వుండడంలేదు. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసంచేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు.పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనయినా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

## శిక్షణ ఇప్పించాలి

తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్ అంగరంగ వైభవంగా జరిగిందన్నమాట నిజం. కాని గద్దర్ సామాజిక విలువలు అయన బడుగువర్గాల గురించి చేసిన సేవలు, ఆయన జీవిత లక్ష్యాలను ప్రతిబింబించే అంశాలను టచ్ చేస్తూ వచ్చిన సినిమాలు గాని, రాష్ట్ర పోరాటల అంశంగాఉన్నటువంటి వాతావరణం కనిపించడం లేదని చాలా మంది పెద్దలు బాహాటంగానే చెపుతున్నారు. అగ్రనటులనే చెప్పబడే వారి ప్రవర్తన సందేహ స్థితిలో నెట్టవేయబడింది. ముందు ఏ పి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విలువలు, ప్రవర్తనలు, క్రమశిక్షణలకు నియమించిన చాగంటి కోటేశ్వరరావు దగ్గర మన నటులకు శిక్షణ ఇప్పిస్తే బావుంటుంది ప్రజలకు కాదు. లక్షల మంది ఊరికే ఎగబడి జేబులు ఖాళీ చేసుకునే ప్రేక్షకులూ కళ్లు తెరచి చూస్తే కొంచెమైనా మారుతారేమో.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## క్రొయేషియాకు సహకారం

క్రొయేషియాకు ఇటీవల మోడీ పర్యటించడంతో రెండు దేశాల మధ్యసహకారం మొదలైయ్యింది. మోదీని అక్కడి భారతీయులు భారత సంస్కృతి,సంప్రదాయాలతో స్వాగతం పలికారు. క్రొయేషియాకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తాం అనగానే క్రొయేషియా ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

-కనుమ ఎల్లారెడ్డి, హైదరాబాద్

## లంచగొండుల్లో మార్పు రావడం లేదు?

ఈమధ్యన రోజూ ఏ వార్తా దినపత్రికలు తిరగవేసినా పత్రికల్లో లంచం తీసుకుంటూ ఉభయ రాష్ట్రాల్లో ఏ.సీ.బీకి చిక్కిన ప్రభుత్వ ఉద్యోగి అంటూ వార్తలు వస్తున్నాయి. రోజూ పత్రికల్లో ఇటువంటి వార్తలు కామన్ అయిపోయాయి. అయితే రోజూ ఉభయ రాష్ట్రాల్లో ఏ.సీ.బీ అధికారులు దాడులు చేస్తున్నా ప్రభుత్వ అధికారుల్లో ఎందుకు మార్పురావడం లేదు. కారణం వారిలో భయంలేకపోవడం. రోజులు మారుతున్నకొద్దీ చట్టాలు మారాలి. తప్పు చేస్తే వెంటనే శిక్ష పడాల్సిందే. ఇలా ఏ.సీ.బీకి చిక్కిన ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగి అయినా వెంటనే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి వారికి పెన్షన్ సదుపాయం కూడా రద్దు చేయాలి.అప్పుడే మిగతాప్రభుత్వ ఉద్యోగులకు ఇంకోసారి లంచం అడగాలంటే భయపడతారు. కావున ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం సీరియస్‌గా తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## యుద్ధాలు శాంతిస్థాపనకు అవరోధాలు

ఎవరి మధ్యవర్తిత్వం వల్ల ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కేవలం యుద్ధం చేయలేక పాకిస్థాన్ ప్రాధేయ పడితేనే కాల్పులను విరమించామని ప్రధాని మోడీ మరల ట్రంప్‌కు ఫోను చేసి చెప్పినప్పటికి ఆ మరుక్షణమే తనచొరవవల్లే యుద్ధం ఆగిందని ప్రగల్భాలు పలకడం మానలేదు. ఎవరి వల్ల ఎక్కడ దాడులు సంభవిస్తాయనే భయంతో సన్నద్ధంగా ఉండాలని అన్ని దేశాలు అణ్వాయుధాలను తయారు చేసుకుంటున్నాయి. ఈయుద్ధాలు శాంతి స్థాపనకు తీవ్ర అవరోధాలు. దేశాభివృద్ధి మానవ మనుగడకే పాటుపడాలి కాని స్వార్థచింతనతో వినాశనానికి దారి తీయకూడదు. దేశాభివృద్ధి మానవ మనుగడకే పాటుపడాలి కాని స్వార్థ చింతనతో వినాశనానికి దారితీయకూడదు. గత చరిత్రంతా యుద్ధాలమయం. ఏజాతి చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణం అని మహాకవి శ్రీశ్రీ దశాబ్దాల క్రితమే అన్నాడు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## నిరుద్యోగులకే అవకాశం ఇవ్వాలి

డిఇడి., బిఇడి.,ఎంఇడి కళాశాలలో ఖాళీగా ఉన్న బోధన పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్లలో ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి పెన్షన్ తీసుకునే వారిని నియమించకుండా వారిని అనర్హులుగా ప్రకటించి, ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఆ పోస్టులను ఇవ్వాలి.

-మేడి. నరేష్ కుమార్,హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విశ్వంతో అనుసంధానించే సంపూర్ణ జీవన విధానం యోగా

డి.జయరాం

వేల ఏళ్ల క్రితం మన పుణ్యభూమిలో ఒక లోతైన తత్వంగా, ఆధ్యాత్మిక సాధనగా అంకురించిన యోగా, నేడు ప్రపంచ నలుమూలలకూ విస్తరించి, విభిన్న సంస్కృతుల ప్రజలకు శాంతిని, శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తోంది. గంగానది పురాతన ఒడుల నుండి పశ్చిమ దేశాల ఆధునిక నగరాల దాకా సాగిన ఈ యోగా ప్రస్థానం, మన కాలాతీత జ్ఞానానికి, నిబద్ధతతో కూడిన కృషికి, మన అమూల్యమైన వారసత్వాన్ని మానవాళితో పంచుకోవాలనే భారతదేశ అకుంఠిత దీక్షకు ఓ సజీవ నిదర్శనం. ఈ సంవత్సరం, 'ఒకటే భూమి ఒకటే ఆరోగ్యం కోసం యోగా' అనే నినాదం ప్రధానంగా నిలుస్తోంది. 2025 ఇతివృత్తం శారీరక, మానసిక శ్రేయస్సుతో పాటు పర్యావరణ పరిరక్షణలో యోగా పాత్రను ప్రముఖంగా చాటుతుంది. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటి నుండి సాధించిన విజయాలకు ఇది ప్రతీక. ముఖ్యంగా, 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవ ఇతివృత్తాన్ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా ప్రకటించడం విశేషం. యోగా ద్వారా ప్రపంచాన్ని ఆరోగ్య పథంలో నడిపించాలనే ఆయన దార్శనికతకు ఇది ప్రబల నిదర్శనం, పర్యావరణ స్పృహ, మానవ ఆరోగ్యం మధ్య సామరస్యాన్ని నొక్కి చెబుతుంది. యోగా అంటే కేవలం రకరకాల భంగిమలు వేయడమే అనుకుంటే పొరపాటు! ఇది ఒక సంపూర్ణ తత్వశాస్త్రం, ఒక ఉన్నత విజ్ఞాన శాస్త్రం, అన్నిటికీ మించి ఒక జీవన కళ. సంస్కృత ధాతువు 'యుజ్' నుండి ఉద్భవించిన 'యోగా' అంటే చేరడం, కలపడం, లేదా ఏకం కావడం. ఇది మనసుశరీరం, ఆలోచన ఆచరణ, మనిషిప్రకృతి మధ్య ఏకత్వాన్ని సూచిస్తుంది. వ్యాధుల నివారణకు, సంపూర్ణ ఆరోగ్యానికి, జీవనశైలి సమస్యల పరిష్కారానికి యోగా ఒక గొప్ప మార్గమని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ఆధునిక విజ్ఞానం కూడా ఈ సత్యాన్ని నిరూపిస్తోంది! మనలోని చైతన్యాన్ని విశ్వ చైతన్యంతో అనుసంధానించడమే దీని అంతిమ లక్ష్యం. ఐదు వేల ఏళ్ల నాటి సింధు లోయ నాగరికతలో సైతం యోగా ఆనవాళ్లున్నాయి. ఋగ్వేదం, ఉపనిషత్తులు యోగా గురించి ప్రస్తావించగా, క్రీ.శ. 400 ప్రాంతంలో మహర్షి పతంజలి తన యోగా సూత్రాలలో అష్టాంగ యోగాను క్రమబద్ధీకరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక కీలకమైన ప్రజా ఆరోగ్య ఉద్యమంగా మారింది. భారతదేశ ప్రజా ఆరోగ్య విధానాలలో దీని ప్రాముఖ్యత మరింత పెరిగింది. యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఇటీవలికాలంలో జరిగిన ఒక అద్భుతమైన ఘట్టం. దీనికి ప్రధానంగా ప్రధా ని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వమే కారణం. 2014 లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, ఆయన యోగాకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సంకల్పించారు. 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆయన చేసిన తొలి ప్రసంగం చారిత్రాత్మకం. 'యోగా భారతదేశ సనాతన సంప్రదాయపు అమూల్యమైన బహు



మతి... వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో యోగా మనకు సహాయపడుతుంది. కాబట్టి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించడానికి కృషి చేద్దాం' అన్న ఆయన పిలుపు విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనించింది. కేవలం రెండున్నర నెలల వ్యవధిలోనే, 2014 డిసెంబర్ 11న, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంత ర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించే తీర్మానాన్నిరికార్డు స్థాయిలో 177 సభ్య దేశాల మద్దతుతో ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఇంతటి ఏకాభిప్రాయం అరుదు. ఇది యోగా సామర్థ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తించడాన్ని, భారతదేశానికి గొప్ప దౌత్యవిజయాన్ని చాటిచెప్పింది.ప్రధాని మోడీ కేవలం దినోత్సవ ప్రకటనతో ఆగకుండా, యోగాను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఒక బహుముఖ, వ్యూహాత్మక విధానాన్ని అనుసరించారు.యోగాను భారతదేశసాంస్కృతిక వారసత్వంలో భాగంచేసి, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంచే సాఫ్ట్‌పవర్ డిప్లొమసీ సాధనంగా ఉపయోగించారు. మోడీ స్వయంగా యోగాసాధన చేస్తూ, బహిరంగంగా ప్రచారం చేయడం ద్వారా లక్షలాది మందికి ఆదర్శంగా నిలిచారు. అలాగే, 2014లో ఆయుష్ మంత్రిత్వ శాఖను స్థాపించడం ద్వారా యోగా ప్రోత్సాహానికి అధికారికమద్దతు లభించింది. ప్రపంచ రికార్డుల విషయానికి వస్తే, 2015లో ఢిల్లీలో 39,000 మందితో, 2023లో న్యూయార్క్‌లో 135కు పైగా దేశాల ప్రతినిధులతో యోగా చేసి గిన్నిస్ రికార్డులు నెలకొల్పారు. ఇవి యోగా ఐక్యతాశక్తిని చాటాయి. యోగా కేవలం భారతదేశ అజెండా కాదని,మానవాళి శ్రేయస్సు కోసమని ఆయన నొక్కి చెప్పారు, తద్వారా ప్రపంచ భాగస్వామ్యాన్ని పెంపొందించారు. యోగాకు పెరుగుతున్న ప్రాచుర్యానికి దాని అపారమైన ప్రయోజనాలే కారణం. శారీరకంగా, యోగా వశ్యత, బలం,సమతుల్యత,భంగిమను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది, రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది, బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. దీర్ఘకాలిక నొప్పులు, శ్వాసకోశ, జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని అనేకమంది చెబుతారు.మానసికంగా, భావోద్వేగపరంగా యోగా లోతైన ప్రభావం చూపుతుందని శాస్త్రీయంగానూ నిరూపితమవుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, యాప్‌లు, యోగా స్టూడియోల విస్తరణ ద్వారా అందుబాటు పెరగడం, ప్రముఖులమద్దతు, సోషల్ మీడియా ప్రభావం యోగా ప్రజాదరణకు దోహదపడ్డాయి. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రదేశాల్లో 'యోగా సంగం'పేరిట సామూహిక యోగా ప్రదర్శనలు జరగనున్నాయి. విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాన వేదికగా నిలవనుంది. ఇక్కడ ప్రధాని మోదీ పాల్గొననున్నారు, సుమారు 2.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర 2025" పేరుతో నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా ఉత్సవాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇందులో రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. యోగా ప్రోత్సాహానికి కృషి చేసిన వారికి "పీఎం యోగా అవార్డులు 2025" కింద ట్రోఫీ, సర్టిఫికెట్, రూ. 25 లక్షల బహుమతి లభిస్తాయి.ఇతర కార్యక్రమాలలో యోగ బంధన్ (10 దేశాలతో ప్రపంచ భాగస్వామ్యం), యోగ పార్కులు (1,000 యోగా పార్కుల అభివృద్ధి), యోగ సమావేశాలు (దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం), యోగ ప్రభవ (ప్రజా ఆరోగ్య ప్రభావం అంచనా), యోగ కనెక్ట్ (వర్చువల్ గ్లోబల్ సమ్మిట్), హరిత్ యోగ (చెట్ల పెంపకం), యోగ అన్‌ప్లగ్డ్ (యువత కోసం), యోగ మహా కుంభ్ (వారం రోజుల ఉత్సవాలు), సమ్యోగం (ఆధునిక ఆరోగ్య సంరక్షణతో అనుసంధానం) వంటివి ఉన్నాయి. ●

Main tab page 111_Main tab page 111.qxd 6/20/2025 11:41 PM Page 1



## ఘనంగా రెవెన్యూ డే ర్యాలీ...

**ఒంగోలు, ప్రభాతవార్త**




రెవిన్యూ డే సందర్భంగా శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఒంగోలు మినీ స్టేడియం నుంచి కలెక్టరేట్ వరకు ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, డిఆర్ఓ ఒబులేసు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ ర్యాలీని ప్రారంభిస్తారు. అనంతరం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.






## కండక్టర్‌లకు యోగా శిక్షణ

**ఒంగోలు టౌన్, జూన్ 20, ప్రభాతవార్త**



యోగాంధ్రలో భాగంగా ఆర్‌టిసి డిపో నందు కండక్టర్‌లకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. యోగా గురువు ఆంజనేయులు యోగా ప్రాముఖ్యతను వివరించి కండక్టర్‌లచే యోగాసనాలు వేయించారు. ఆదాయపెంపుదలకు పాటించాల్సిన పద్ధతులు, ఆరోగ్య రక్షణ, ప్రయాణీకులతో వ్యవహరించాల్సిన తీరును జిల్లా ప్రజా రవాణా అధికారి జి.సత్యనారాయణ వివరించారు. కార్యక్రమాన్ని ఎటిఎం కమర్షియల్ జి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

## పనిగంటల పెంపుపై నిరసన

**ఒంగోలు టౌన్, జూన్ 20, ప్రభాతవార్త**




పనిగంటల పెంపును నిరసిస్తూ కార్మిక, కర్షక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని నుంచి 10 గంటల పని విధానం అమలు చేయాలని జిఓ జారీ చేయడం శ్రమ దోపిడీనని అన్నారు. మహిళలకు నైట్ డ్యూటీ ప్రతిపాదన సరికాదని, మహిళలను అభద్రతాభావానికి గురి చేయడం తగదన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మోహన్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేసి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పొగాకును గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### - కెవివి ప్రసాద్ డిమాండ్

**ఒంగోలు టౌన్, జూన్ 20, ప్రభాతవార్త**




పొగాకు గిట్టుబాటు ధర కోసమై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో మల్లయ్య లింగం భవనం నందు కె.వీరారెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ వ్యాపారుల మెడలు వంచి గిట్టుబాటు ధరలు ఇప్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. పొగాకుతో పన్నుల రూపంలో వేల కోట్ల విదేశీమారక ద్రవ్యం లభిస్తున్నా రైతుల ప్రయోజనాలను పట్టించుకోవడం లేదన్నారు. తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు బలైపోతున్నారన్నారు. బర్లీ పొగాకు సాగు చేయమని రైతులకు చెప్పిన కంపెనీల ప్రతినిధులు ఇప్పుడు ప్లేటు ఫిరాయించి విదేశాలలో ఎక్కువగా పండిందని తప్పించుకో చూస్తున్నారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరుగుతుంటే పొగాకు బోర్డు చోద్యం చూస్తున్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితి చక్కదిద్దక పోతే రైతులు తిరగబడటం ఖాయం అన్నారు. సదస్సులో రంగా కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ సుబ్బారెడ్డి, ఎపి రైతు కూలీ సంఘం సహాయక కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, ఎపి రైతు సంఘం(సిపిఎం) జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి చదువుకి అండగా సూర్యశ్రీ ట్రస్ట్

**ఒంగోలు, ప్రభాతవార్త**






ఒంగోలులోని బండ్లమెట్లకు చెందిన సలాంకి అమ్మ నాన్న చిన్నప్పుడే వదిలిపెట్టి వెళ్లారు. ఆ బాబుకి టే కేర్‌గా జాబ్ చేస్తున్న సుమతి అనే ఆమె పెంచుంది. ఈ బాబుకి ఇంటర్ ఫస్టియర్లో 92 మార్కులు వచ్చాయి. పేద కుటుంబానికి చెందిన సలాంకి పై చదువులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో సూర్యశ్రీ ట్రస్ట్‌కి సంప్రదించారు. సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణ, ఎన్ఆర్ఐ నరేష్ కుమార్‌తో మాట్లాడి నరేష్ కుమార్ సహకారంతో మండవ మురళీకృష్ణ స్వయంగా కాలేజ్‌కి వెళ్లి కరస్పాండెంట్‌తో మాట్లాడి ఆ విద్యార్థి పరిస్థితి వివరించి కాలేజీ ఫీజు, పుస్తకాలు కింద రూ.31,000 చెల్లించారు. అంతే కాకుండా ఆ విద్యార్థికి నూతన వస్త్రాలు కోసం 1500 రూపాయలు సహాయం చేశారు. విద్యార్థి బాగా చదువు కోవాలని సూచించారు. బాగా చదువుకుంటే భవిష్యత్తులో కూడా మన సూర్య శ్రీ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియపరిచారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో బహుమతి సాధించిన యంఆర్ఓ ఆలా శ్రీనివాసరావు

**ఒంగోలు, ప్రభాతవార్త**

యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో జరిగిన యోగా పోటీల్లో ప్రకాశం జిల్లా కొండపి యంఆర్ఓ ఆలా శ్రీనివాసరావు బహుమతి పొందారు. విజయవాడు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్, టూరిజం శాఖమంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.






# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## ఎంపి మాగుంటకు యువగళం పుస్తకాన్ని అందజేసిన మంత్రి లోకేష్

**ఒంగోలు టౌన్, జూన్ 20, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా యువతను భాగస్వామ్యం చేస్తూ జరిపిన పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన నివాసంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డికి అందజేశారు. 226 రోజుల పాటు 3312 కి.మీ.పాదయాత్రలో యువజన సంక్షేమం గురించిన అంశాలను తెలుసుకున్నానని, విద్యా వ్యవస్థ బలోపేతం, ఉపాధి అవకాశాల కల్పనకై ప్రత్యేక చర్యలను ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందని ఎంపికి వివరించారు.

## యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి

### - రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఈనెల 21న జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో సుమారు 11 లక్షల మందితో ఒకే సమయంలో యోగ కార్యక్రమం నిర్వహించబడునని, ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఒంగోలులోని మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు పతంజలి బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ సంవత్సరం 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలోని వైజాగ్‌లో జరిగే యోగ కార్యక్రమంలో గౌరవ భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనబోతున్నట్లు తెలిపారు. గిన్నీస్ వరల్డ్ రికార్డు చేయబోతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు, ఒక లక్షా 50 వేల ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగ సాధన చేయబోతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా గత నెల మే 21వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించేలా యోగాంధ్ర క్యాంపెయిన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో 11 లక్షల మంది ప్రజలను యోగ కోసం రిజిస్టర్ చేసి వారందరికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రేపు జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగ కార్యక్రమం నిర్వహించబడునని కలెక్టర్ వివరించారు. ఈ రోజు వచ్చిన స్వయం సహాయక సంఘాల సభ్యులందరికి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఇదే స్ఫూర్తితో రేపు జరగనున్న యోగ దినోత్సవ వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. 21వ తేదీ యోగ దినోత్సవం అనంతరం కూడా ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలను కోరారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగా యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ కోరిన మీదట ఐక్యరాజ్య సమితి 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. రేపు జరగనున్న 11వ అంతర్జాతీయ దినోత్సవం రోజున వైజాగ్‌లో గౌరవ భారత ప్రధానమంత్రి పాల్గొను



యోగ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొనుచున్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో యోగ యొక్క ఆవశ్యకతను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కలనఇపస్తూ నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్‌ను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన శైలిలో భాగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని, రేపు జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి దైనందిన జీవితంలో అనేక ఒత్తిడిలు, సమస్యలతో జీవనం సాగిస్తున్న తరుణంలో వాటిని అధికమించాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆరోగ్యాన్ని, మన ఆశయాన్ని, మన అభివృద్దిని సాధించాలంటే సాధించాలన్న లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్‌ను నెల రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. యోగ యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలన్న ఉద్దేశంతో ముఖ్యంగా మహిళలకు యోగ పట్ల అవగాహన కల్పించినట్లయితే ఆ కుటుంబం ఆరోగ్యకరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గాయకులు శరత్ కుమార్ రూపొందించిన యోగ గేయాన్ని ఆవిష్కరించి గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన్నఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు నారాయణ, శ్రీహరి, ఆయుష్ శాఖ ఆర్డీడీ పద్మజాతి, జిల్లా విద్యశాఖాధికారి కిరణ్ కుమార్, పశు సంవర్ధకశాఖ జేడీ రవికుమార్, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, డీఎస్డీఓ రాజరాజేశ్వరి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చునన్నారు. యోగను ప్రజలందరి జీవితంలో భాగం చేయడానికి జిల్లాలో నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. రేపు జరగనున్న యోగ దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ 2047లో ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను

## సచివాలయాల్లో అధికారుల గైర్హాజరు..

### - కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్న చైర్మన్ గఫార్

**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**



సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యాన్ని మన్నించేది లేదంటూ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కఠినంగా హెచ్చరించారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన సేవలందించాల్సిన ఏడుగురు ఉద్యోగుల్లో ఒక్కరు మాత్రమే విధుల్లో ఉండడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వహించని సిబ్బందిపై జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం, మిగిలిన 12 సచివాలయాల్లో కూడా ఇటువంటి పరిస్థితులు ఉన్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి, వారి సమస్యలను స్వీకరించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి, నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే ప్రభుత్వ స్థాయిలో చర్యలు తప్పవు అని చైర్మన్ గఫార్ స్పష్టం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపమే ఉద్యోగుల గైర్హాజరుకు కారణమని పేర్కొంటూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణను మరింత బలపరచాలని సూచించారు.

## నల్లబర్లీ పొగాకుసు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తాం

### - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా









**మద్దిపాడు, జూన్ 20, ప్రభాతవార్త**

రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మద్దిపాడు మండలం గార్లపాడు గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పొగాకును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చీమకుర్తి, మద్దిపాడు, పామూరు, దొనకొండ, కొత్తపట్నం, ముండ్లమూరు, పొదిలి, తాళ్లూరు, నాగులుప్పలపాడు, ఒంగోలు వంటి 10 మండలాలలో 1088 మంది రైతులు 4841 ఎకరాల విస్తీర్ణంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసినట్లు చెప్పారు. తద్వారా 50, 380 క్వింటాళ్ల పొగాకు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో తొలిసారి నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయిస్తున్నట్లు ఆయన అన్నారు. హెచ్‌డీఎం రకం పొగాకును కిలో రూ.120, హెచ్‌డీ ఎక్స్ రకం పొగాకును కిలో రూ.60 చొప్పున అదికారులు కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. తేమ శాతం 20 లోపు ఉండేలా చూసుకోవాలని, రైతులకు సూచించారు. మార్క్‌ఫెడ్ కు విక్రయించాలనుకునే రైతులు ముందుగా సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. తద్వారా రైతులు ఏ రోజు ఏ ప్లాట్ ఫారం వద్దకు పొగాకును తీసుకురావాలో వారి మొబైల్‌కు ముందస్తు సందేశం వస్తుందని తెలిపారు. ఈ నిబంధనలు పాటించి అధికార యంత్రాంగానికి సహకరించాలని రైతులకు ఆయన సూచించారు. తమది రైతులకు అండగా నిలిచే ప్రభుత్వమని, పూర్తి స్థాయిలో నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్క్‌ఫెడ్ సంస్థ మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్‌బాబు, ప్రాజెక్టు మేనేజర్ కళ్యాణ్‌రామ్, డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, టీడీపీ నాయకులు మండల జయంతిబాబు, మండల టీడీపీ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, జూన్ 20, ప్రభాతవార్త**
తిరుమల వెంకటేశ్వరస్వామిని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దర్శించుకున్నారు. పొగాకు రైతుల సమస్య తీరాలని, రైతులకు మంచి జరగాలని, ఆ కుటుంబాలు ఎల్లవేళలా ఆనందంగా ఉండాలని,పాడి పంటలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వానికి తిరుమల వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఉన్నారు.

# ఘనంగా వ్యవసాయ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభ




**సీఎస్‌పురం, జూన్ 20, ప్రభాతవార్త**
వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులు డిగ్రీ తరువాత పీజీ కోర్సులు చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ అన్నారు. గురువారం రాత్రి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గౌరవ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ బోధన సిబ్బందితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసి ఇతర ఉన్నతమైన విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడి అధ్యాపకులకు, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల టీడీపీ అధ్యక్షులుగా తిరిగి మద్దినేని హరిబాబు ఎన్నిక



**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల టీడీపీ తిరిగి మద్దినేని హరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే విజయ్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండల టీడీపీ పరిశీలకులు కొండగుంట శ్రీహరి సమక్షంలో సంతనూతలపాడు మండల టీడీపీ కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. సంతనూతలపాడు మండలం ఎంవేములపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గొర్లమిట్ట గ్రామానికి చెందిన ప్రస్తుత మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబును ఒక సంవత్సరం పాటు కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ డైరీ డైరెక్టర్ సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామానికి చెందిన అబ్బూరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. సంతనూతలపాడు గ్రామానికి చెందిన మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులైన రావులపల్లి వెంకట సురేష్‌బాబును మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఈ మేరకు ఎన్నుకున్నారు. మండల టీడీపీ కమిటీలో తమకు స్థానం కల్పించిన సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, మండల పరిశీలకులు కొండగుంట శ్రీహరి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు తదితరులకు నూతన మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ గౌరవ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ డే



**కొనకనమిట్ల, జూన్ 20, ప్రభాతవార్త**
కొనకనమిట్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని తహశీల్దార్ ఆవుల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కేక్ కట్ చేశారు. తొలుత వీఆర్ఏలకు కేక్‌ను తినిపించి వారిని అభినందించారు. తహశీల్దార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితం రెవెన్యూ వ్యవస్థ ఆవిర్భవించిందని, సాక్షాత్తు భద్రాచలంలో శ్రీరాముల వారిని ప్రతిష్టించింది గుడి కట్టించిన వ్యక్తి అప్పటి తహశీల్దార్ రామదాసు అని తహశీల్దార్ గుర్తు చేశారు. అప్పటి నుండి రెవెన్యూ వ్యవస్థ కొనసాగుతూ ఉందని రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలతో పాటు ఇంటి స్థలం, సర్టిఫికేట్, పట్టాదారు పాస్ బుక్, లేట్ డెర్త్, రెసిడెన్సీ ధృవీకరణ పత్రాలు, రైస్ కార్డు లాంటి ఎన్నో సేవలను ప్రజలకు అందిస్తున్న ఘనత రెవెన్యూ వ్యవస్థదని పేర్కొన్నారు. వీఆర్వోలు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీ ఇట్లా అరుణ, ఆర్ఐ శ్రీనివాసులు, నాయకులు వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, ముప్పా కాటంరాజు, వీఆర్వోలు ఎంఎన్‌వీ దిలీప్ కుమార్, రాణా ప్రతాప్ రెడ్డి, మంచా రమేష్, వి.సుబ్బారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం

# మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**కొనకనమిట్ల, జూన్ 20, ప్రభాతవార్త**
జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష నందు అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి, రెండవ దఫా ఎంపిక కాబడిన వారికి ఆయా పాఠశాలలు, కళాశాలల్లో సీట్లు మంజూరు చేయటం జరిగిందని వెలుగొండ గురుకుల ప్రిన్సిపాల్ ఎస్‌కే ఇబ్రహీం తెలిపారు. కొన్ని పాఠశాలల్లో 5వ తరగతిలో ఖాళీలు ఉన్నందున ఈనెల 22న చీమకుర్తి బాలికల గురుకుల పాఠశాల నందు బాలికలకు 23న దర్శి బాలుర గురుకుల పాఠశాలలో అలాగే ఇంటర్ మొదటి సంవత్సరానికి 26న సింగరాయకొండ గురుకుల పాఠశాలలో బాలికలకు, 27న దర్శి గురుకులంలో బాలురకు గత ప్రవేశ పరీక్షకు హాజరైన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్‌లు జరుపబడునని తెలిపారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనుల పరిశీలన



**గుంటూరు తూర్పు, జూన్ 20 ,ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా పరిశీలించారు. జిల్లా పరిషత్తు కార్యాలయం నిర్మించి 60సంవత్సరాలు అయ్యింది. దీంతో కార్యాలయంలో చాలా చోట్ల స్లాబులు పెచ్చులు ఊడి పగుళ్ళు ఇచ్చి సిబ్బందికి ఇబ్బందికరంగా మారడంతో మరమ్మత్తుల నిమిత్తం రూ.30లక్షలు కేటాయించారు. దీంతో కార్యాలయంలోని కారిడార్ స్లాబ్, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టారు. ఛైర్మన్ క్రిస్టినా వీటిని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గతంలో పలు సందర్భాల్లో పెచ్చులూడి పడిన సంఘటనలు ఉండటంతో వెంటనే మరమ్మత్తులు చేయటానికి ఆమె ఆదేశాలు జారీ చేశారు. జరుగుతున్న పనుల పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మండల టీడీపీ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

**మద్దిపాడు, జూన్ 20, ప్రభాతవార్త**
ఒంగోలు మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ కార్యాలయం నందు మద్దిపాడు మండల టీడీపీ కార్యవర్గ సమావేశం ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమం పరిశీలక కమిటీ సభ్యులు రాష్ట్ర టీడీపీ సెక్రటరీ అడక స్వాములు, సంతనూతలపాడు నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, అద్దంకి నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు మద్దిపాడు మండల పరిశీలకులు నాగినేని రామకృష్ణ సమక్షంలో నిర్వహించిన పార్టీ ఎన్నికల నందు మద్దిపాడు మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావును నూతన మండల పార్టీ అధ్యక్షులుగా, ఇనమనమెల్లూరు మాజీ ఎంపీటీసీ, టీడీపీ బీసీ సీనియర్ నాయకులు మందపల్లి శ్రీనివాసరావును మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పుగుండూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ పార్టీ నాయకులను కలుపుకుంటూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతనంగా అధ్యక్ష పదవి చేపట్టిన ఉప్పుగుండూరు నాగేశ్వరరావును, ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావును పలువురు టీడీపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పూలమాలలతో శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ టీడీపీ మండల అధ్యక్షులు మండల జయంతిబాబు, టీడీపీ సీనియర్ నాయకులు బేతనమూడి రాము, రావి నరసింహారావు, రావి ఉమామహేశ్వరరావు, దాసరి రమేష్, మండల క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.





# శ్రీదేవి భూదేవి తో శ్రీనివాసుని పరిణయం

- స్వామి అమ్మవార్ల కళ్యాణంతో పులకించిన భక్తజనం
- స్వామి అమ్మవార్ల కళ్యాణ క్రతువులో పాల్గొన్న దంపతులు
- ప్రత్యేక అలంకరణలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి





**ఒంగోలుకల్చరల్,జూన్ 20,ప్రభాతవార్త**
ఒంగోలు కమ్మపాలెం లక్ష్మీపురంలో నూతనంగా నిర్మించినవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మండలాభిషేక పూజలు పూర్తి సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. సందర్భంగా నిర్వాహకులు దేవస్థాన ఆవరణలో చూడచక్కని కళ్యాణ వేదికను ఏర్పా టు చేశారు. వేదిక పై శ్రీదేవి, భూదేవి వేంకటేశ్వర స్వామిని కొలువు తీర్చిభక్తుల హర్షధ్వానాల నడుము జరిపించిన స్వామి కళ్యాణోత్సవం నేత్రోత్సవంగా సాగింది. ఈ సందర్భంగా అర్చక స్వాములు కళ్యాణ్ చక్రవర్తి ఋత్విక బృంధం ముందుగా దేవేరులను కంకణధారులను చేసి నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. అభిజిత్ శుభ ముహూర్త లగ్నంలో స్వామి అమ్మవార్లకు జీలకర్ర బెల్లంపెట్టి అర్చకులు కన్యాదానం. మాంగళ్యధారణ, తలంబ్రాల సమర్పణ. మాల మార్పిడిని శాస్త్రబద్ధంగా నిర్వహించారు. అనంతరం పుష్పార్చనను జరిపించి స్వామి కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త అల్చూరి చంద్రమౌళి విజయలక్ష్మీ దంపతులు, రవిచంద్ర వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి చతుర్దశ వార్షికోత్సవ వేడుకలు కర్నూల్ రోడ్డు సమతానగర్‌లో మహాగణపతి రాజ్యలక్ష్మి సహిత ప్రసన్న వెంకటేశ్వర స్వామి చతుర్దశ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం పదకొండు గంటలకు లక్ష్మి పద్మావతి ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఆగమ ప్రవర్త శ్రీ మదష్టాక్షరీ సుదర్శన హనుమాన్ ఉపాసకులు పంచశతాధిక ప్రతిష్టాపన చార్య పండిత్ పరాంకుశం కేశవాచార్యులు నిర్వాహణలో శ్రీదేవి భూదేవి ప్రసన్న వెంకటేశ్వర స్వామి పరిణయ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణంలో పదిమంది దంపతులు స్వామి అమ్మవార్ల కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.





# జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన

**గిద్దలూరు,జూన్ 20,ప్రభాతవార్త**
గిద్దలూరు న్యాయవాదులకు సమీక్ష సమావేశం తేదీ 05-07- 2025 గిద్దలూరు నందు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా, అధికంగా కేసులు రాజీ మార్గంలో పరిష్కరించేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాలని న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఈరోజు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఛైర్మన్ శ్రీ ఏ. ఓంకార్ ఈ విషయాన్ని తెలియజేశారు. "రాజీమార్గమే రాజమార్గం" అని వ్యాఖ్యానించిన ఆయన, రెండు పక్షాలూ ప్రశాంతంగా సమస్యలు పరిష్కరించుకుని ముందుకు సాగాలనే సూచన చేశారు. ఇలాచేస్తే న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, సమయపాలనతోపాటు ధనసంరక్షణ సాధ్యమవుతుందనిపేర్కొన్నారు. ఈసమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కె.భరత్‌చంద్ర, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.ఎన్. శేషశయాన రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. తిరుమల ప్రసాద్, ఏ.జి.పీ డి.సంగీతరావు, సీనియర్ న్యాయవాదులు పి.రాజశేఖర్ రెడ్డి, కె. హిమశేఖర్ రెడ్డి, ఎస్.వి. భాస్కరరావు, కె.రవిప్రకాష్ బాబు, బి.ఐజాక్ మొగల్ హజరాంబి, జూనియర్ న్యాయవాదులు జె.రంగమోహన్, డి.సిద్దయ్య, వివిఎన్.సుధీర్‌కుమార్, కె.విక్రమాదిత్యరెడ్డి, పి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.




# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## - కమీషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు తూర్పు, జూన్ 20,ప్రభాతవార్త**
నగరపాలక సంస్థ తూర్పు సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ మహబూబ్ సుభానిని కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యం, ప్రజా ఫిర్యాదుల మేరకు తమ మాతృశాఖకు సరెండర్ చేస్తున్నామని శుక్రవారం నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సర్వేయర్ షేక్ మహబూబ్ సుభానికి కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంపై గతంలో పలుమార్లు హెచ్చరించినా పనితీరు మెరుగు పరుచుకోలేదన్నారు. సర్వే కోసం అర్జీలు అందించిన ప్రజల నుండి సర్వే సర్టిఫికెట్ల జారీలో కూడా అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. సుభానిని తమ మాతృశాఖకు తక్షణం సరెండర్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నగరపాలక సంస్థలో కొరత ఉన్నందున డైరెక్టర్ సర్వే, సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ వారికి జిఎంసికి అదనంగా సర్వేయర్లను కేటాయించాలని లేఖను పంపామన్నారు. దీర్ఘకాలంగా సర్వేయర్ల అసిస్టెంట్లులుగా ఉన్న అప్కాస్ సిబ్బందిని పూర్తి స్థాయిలో తొలగించి వారి స్థానంలో సీనియార్టీ క్రమంలోని పర్మినెంట్ ఛైన్మెన్లను అసిస్టెంట్లుగా విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. అలాగే పరిపాలన అవసరాల రీత్యా గుంటూరు 2 సర్వేయర్ లక్ష్మీనారాయణకు తూర్పు సర్వేయర్ విదులు అదనంగా కేటాయించామని తెలిపారు.

# జడ్పీ నిధులతో చేపట్టిన పనులు వివరాలు తెలియజేయాలి



**గుంటూరు తూర్పు, జూన్ 20,ప్రభాతవార్త**
జిల్లా పరిషత్తు నిధులతో చేపట్టిన పనుల పురోగతిని ఎప్పకటిప్పుడు అధికారులు తెలియజేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేవంలో ఆమె ముఖ్య పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా పరిషత్తు సీఈవో జ్యోతి బస్సు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాఉడతూ జరుగుత్ను పనుల వివరాలను ప్రతి నెల మొదటి వారంలో జిల్లా పరిషత్ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. రద్దు పరిచిన, చేపట్టడానికి వీలులేని పనులు వివరాలను కూడా జిల్లా పరిషత్‌లోని సంబంధిత శాఖకు తెలియజేయాలని చెప్పారు. జడ్పీ నిధులతో చేపట్టిన పనుల వివరాలను ఎంబుక్, బిల్లులను సంబంధిత అధికారులు భద్రపరచాలని, సకాలంలో పనులకు సంబంధించిన డిపాజిట్లు చెల్లించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

# అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి




**గుంటూరు తూర్పు, జూన్ 20,ప్రభాతవార్త**
భారతి విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 18వ అఖిలభారత మహాసభలు కేరళ కోజికోడ్ జిల్లాలో ఈనెల 27నుంచి 30వరకు జరుగుతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు గుంటూరు జిల్లాలో అన్ని మండలాలు, కాలేజీలో ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ఈ మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని, ఈ విద్యా విధానంలో విద్యను కాషాయకరణ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తుందని, విద్యార్థులకు ఎంతో నష్టపరిచే విధంగా ఉందన్నారు. దీని ప్రత్యామ్నాయని ఆలోచించి నూతన ప్రణాళికను రూపొందించాలన్నారు. 1970లో విద్యార్థులందరూ సమస్యలు తీరక ఇబ్బందులు పడుతున్నపుడు దేశ వ్యాప్తంగా విద్యార్థులందరూ కలసి కేరళలో మహాసభను ఏర్పాటు చేసుకొని విద్యార్థుల కంటూ ఒక సంఘం కావాలని ఆ సంఘం విద్యార్థుల సమస్యలు తీర్చే విధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యా రంగం ఎలా ఉండాలి, విద్యార్థుల సమస్యల మీద ఎలా పని చేయాలి అనే అంశాల మీద మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్ హిందూ కాలేజీలో జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ మహిళా కళాశాల దగ్గర ఎస్ఎఫ్ఐ ఉమెన్స్ కాలేజీ కార్యదర్శి సౌమ్య జెండా ఆవిష్కరించగా, ఏపీ కాలేజీ దగ్గర ఏసీ కాలేజ్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి షేక్ సుభాని జెండాను, ప్రైవేటు కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ గుంటూరు నగర ఉపాధ్యక్షులు షంషీర్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జాన్, నగర సహాయ కార్యదర్శి రాజ్, నగర్ కమిటీ సభ్యులు ఇర్ఫాన్, నాగ ప్రవీణ్, సుభాని, సైదాబీ, తదితర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ అసహనంగా ఉన్నారు

**గుంటూరు తూర్పు, జూన్ 20 ,ప్రభాతవార్త**
వైసీపీ ప్రభుత్వం వస్తే రఫ్ఫా రఫ్ఫా నరుకుతామని వైసిపి కార్యకర్త ప్లెక్సీల ప్రదర్శనను జగన్మోహనరెడ్డి సమర్థిస్తున్నాడంటే రాష్ట్రంలో హింసను కోరుకున్నట్టుగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ వివరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైఖరి చూస్తుంటే రాష్ట్రంలో అలజడులు సృష్టించి ఆనందం పొందే విధంగా ఉన్నాడని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి పాలన బాగుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్న తరుణంలో జగన్మోహనరెడ్డి గుండాలను రౌడీలను కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నట్లుగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ అసహనంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతుంటే జగన్ తట్టుకోలేక పోతున్నారన్నారు. ఆయన చేసే పర్యటనలు అన్నిరాజకీయ విధానాలకు విరుద్దంగా ఉన్నాయన్నారు. ఆయన రాష్ట్రంలో రౌడీయిజాన్ని పెంచిపోషించే విధంగా ప్రవర్తిస్తున్నాడన్నారు. ఆయన తన విధానాలను మార్చుకోకుంటే 24లో వచ్చిన తీర్పే 29లో కూడా వస్తుందని జోష్యం చెప్పారు. ఇకనైనా తన పద్దతిని మార్చుకోవాలని సూచించారు.

# అతిసారా నివారణపై అవగాహన



**సింగరాయకొండ, జూన్ 20, ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జూన్ 16 నుంచి జూలై 31 వరకు జరుగనున్న అతిసారా వ్యాధి నివారణ కార్యక్రమానికి సంబంధించి బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వంశీధర్,డాక్టర్ లీనా రేఫెల్ నేతృత్వంలో ప్రజలకు వ్యాధి లక్షణాలు,నివారణ మార్గాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ వంశీధర్ మాట్లాడుతూ జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు రోజుకు మూడుసార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు పలుచగా విరోచనాలు చేస్తే అతిసారాగా పరిగణించాలి అని చెప్పారు.అలాంటి సందర్భాల్లో జీరో నుంచి ఆరు నెలల లోపు పిల్లలకుఓఆర్ఎస్ ద్రావణంతోపాటు 20మిల్లీగ్రాముల,హాఫ్‌టాబ్లెట్‌ను 14రోజులపాటు ఇవ్వాలన్నారు. ఆరు నెలల పైబడిన పిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణం, 20 మిల్లీగ్రాముల ఒక టాబ్లెట్ ను14 రోజులపాటుఇవ్వాలన్నారు.అతిసారాను నివారించేందుకు పిల్లలు భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని,శుద్ధమైన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. అలాగే విటమిన్ తి సిరప్ కూడా తగిన విధంగా వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాల్యంలోనే భవిష్యత్‌కు బలమైన పునాది



**సింగరాయకొండ, జూన్ 20, ప్రభాతవార్త**

బాల్యం మనిషి జీవితానికి బలమైన పునాది అని డాక్టర్ స్వర్ణ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఆర్థిక సహకారంతో బాలయోగినగర్ మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రూ.6,000 విలువైన నోటు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మొక్క ఎలా పెరుగుతుందో దానిపై దృష్టి పెడతాం. అలాగే పిల్లల ఎదుగుదల విషయంలో బాల్యంలోనే సుస్థిర పునాది అవసరం. పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు మానవతా విలువలు అలవడాలి. మంచి సమాజ నిర్మాణానికి ఇది ఎంతో అవసరం" అని తెలిపారు. మానవత స్వచ్ఛంద సంస్థ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మానవత ప్రతినిధి కోటపాటి నారాయణ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా మండలంలోని పాఠశాలల చిన్నారులకు అవసరమైన విద్యా పరికరాలు అందించడంలో మానవత సంస్థ ముందుండి పనిచేస్తుంది" అని చెప్పారు.అనంతరం డాక్టర్ స్వర్ణ వెంకటేశ్వర్లును పాఠశాల సిబ్బంది, మానవత సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.వి.సుబ్బారావు, ఉత్తమ ఉపాధ్యాయులు అరిబోయిన రాంబాబు, సుధాకర్ రెడ్డి, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, నరసింహారావు, గుంటక రామలక్ష్మి ్మ, ఉపాధ్యాయులు నరేంద్ర, మారుతీ దేవి, కొల్లూరు వెంకయ్య, పూర్ణచంద్రరావు, హిమబిందు పాల్గొన్నారు.

# కొరిశపాడులో రెవెన్యూ దినోత్సవం



**కొరిశపాడు ,జూన్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొరిశపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందితో కార్యాలయానికి వచ్చిన వారితో గౌరవప్రదంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను వీలైనంత త్వరగా అంకితభావంతో పరిష్కరిస్తామని సిబ్బందితో తహశీల్దార్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డి టి రవికాంత్, మురళి విఆర్ఓ లక్ష్మీనారాయణ, యల్లమంద, సిబ్బంది చంద్రారెడ్డి జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారులతో దేవస్థాన ఎసి సమావేశం



**అద్దంకి , జూన్ 20,ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ సహాయ కమీషనర్ ఎం. తిమ్మానాయుడు అద్దంకి పరిధిలోని 13 బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన నగదును డిపాజిట్ చేస్తే అత్యధిక వడ్డీ ఎవరు ఇస్తారు అని అంశంపై తిమ్మానాయుడు బ్యాంకు అధికారులతో చర్చించారు. 13 బ్యాంకు అధికారులు ఇచ్చిన వడ్డీ రేట్లలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అద్దంకి బ్రాంచ్ వారు నేగోషియేషన్ అనంతరం అత్యధికంగా 7.75శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# లాసెట్‌లో ప్రధమ ర్యాంకు విద్యార్థినికీ అభినందనలు

**అద్దంకి , జూన్ 20 ప్రభాతవార్త**

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ప్రకటించిన పి.జి లా సెట్ పరిక్షా ఫలితాలలో అద్దంకి పట్టణం 15 వవార్డు కు చెందిన బైసాని శ్రీనివాసరావు, సుజాత గార్ల కనిష్ట కుమార్తె బైసాని హరితశ్రీ 113 మార్కులతో స్టేట్ ప్రధమ ర్యాంకు సాంధించింది. ఈ సందర్భంగా శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారు హరితశ్రీని వారి స్వగృహంలో ప్రత్యేకంగా అభినందించి, దుశాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఆళహరి హరి ప్రసాద్, రామకోటేశ్వరరావు, అద్దంకి లేవి ప్రసాద్, లక్ష్మారెడ్డి, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పంగులూరులో ఘనంగా రెవిన్యూ దినోత్సవం



**జె.పంగులూరు ,జూన్ 20 ,ప్రభాతవార్త**

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి. సింగారావు ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ సింగారావు, వి ఆర్ ఓలు, విలేజ్ సర్వేలు, రెవెన్యూ సిబ్బంది శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలకు అర్హులైన వారు జాయింట్ ఎల్ పి ఎం వలన వారి పేరున ఎక్కువ భూమి ఉన్నట్లు చూపిస్తున్నందువలన వారిని అనర్హులుగా పరిగనింపబడుతున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో విలేజ్ సర్వేలు మీటింగు ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా జాయింట్ ఎల్ పి ఎం లను విడగొట్టి పది రోజులలో సింగల్ ఎల్ పి ఎం లుగా మార్చాలని ఆదేశించారు. రైతులు కూడా తమ జాయింట్ ఎల్ పి ఎం లు అందులో ఉన్న రైతులందరూ ఎవరు భూమివారు గట్లు ఏర్పాటు చేసుకొని గ్రామ సర్వేర్లకు సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమం రేపటి నుండే జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించారు.

# శిధిలావస్థకు చేరిన రోడ్లకు మహార్ధశ

**- అద్దంకి నియోజకవర్గంలో రూ.6.84 కోట్లతో బీటీ రోడ్లు**

**బల్లికురవ, జూన్ 20, ప్రభాతవార్త**



నిన్న మొన్నటి వరకు నరకానికి నకళ్ళుగా మారిన గ్రామీణ ప్రాంత రహదారులు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్ చొరువతో నూతన రూపు సంతరించు కుంటున్నాయి. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.6 కోట్ల 84 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దీనిలో భాగంగా గోవాడ రోడ్డుకు రూ.1.20 కోట్లు, వైదన టూ చెన్నుపల్లి రోడ్డుకు రూ.3 కోట్లు, సజ్జాపురంకు రూ.1.20 కోట్లు, మేదరమెట్ల టూ తమ్మవరం రోడ్డుకు రూ.1.44 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ముందుకు పోతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతి సమావేశంలోనూ ప్రసంగిస్తుంటారు. అదే విధంగా శిధిలమైన రహదారుల పనులు కూడా శరవేగంతో పూర్తవుతున్నాయి. రూపురేఖలు లేకుండా పూర్తిగా శిధిలావస్థకు చేరిన బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో కొప్పరం నుండి సంతమాగులూరు వరకు సర్వాంగసుందరంగా తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది. చెన్నుపల్లి వైదన రహదారిలో చివరి దశలో పనులు సాగుతున్నాయి. మోకాలి లోతు గోతుల స్థానంలో నేడు రహదారులు నూతన రూపం సంతరించుకోవడంతో పల్లె ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

# ఖాళీగా ఉన్న అద్దంకి పల్లె వెలుగు బస్టాండ్

**- యోగా దినోత్సవాన్ని తరలిన బస్సులు.. పల్లె ప్రజలకు తప్పని తిప్పలు**

**బల్లికురవ, జూన్ 20, ప్రభాతవార్త**

11వ ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సభకు ప్రజలను తరలించే కార్యక్రమంలో భాగంగా పల్లె వెలుగు బస్సులు తరలి వెళ్లాయి. ఒక్క అద్దంకి ఆర్టీసీ డిపో నుండి 22 బస్సులను యోగా దినోత్సవంకి తరలించినట్లు డీఎం రామ్మోహన్ వెల్లడించారు. అయితే తరలించిన ఈ బసులన్నీ పల్లె వెలుగు బస్సులే కావడం, అన్ని సర్వీసులు సింగిల్ రూట్ సర్వీసులు కావడంతో అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గురువారం నుండి ఈ సర్వీసులు నిలిచిపోవడం, తిరిగి ఆదివారం సాయంత్రానికి గాని రానున్నాయి. అప్పటి వరకు ఒక్క సర్వీసు ఉన్న రహదారుల్లో ఆటోచోదకులు ఇష్టారీతిన ప్రయాణికులను దోచుకుంటున్నారు. ఫలితంగా పల్లె ప్రజల నిందలు ప్రభుత్వం మోయక తప్పని పరిస్థితి.

## నడవ గురురాజు మృతదేహానికి నివాళులర్పించిన మాల జేఏసీ నాయకులు



**హనుమంతునిపాడు, జూన్ 20, ప్రభాతవార్త**

హనుమంతునిపాడు మండల పరిధిలోని సీతారాంపురం(తురకపల్లి) గ్రామానికి చెందిన నడవ గురురాజు (45) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. గురురాజు మృతదేహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించిన కనిగిరి మాల జేఏసీ నాయకులు కలవకూరి శాంతరాజు కొటికల బాల బాదుర్ల, పాపబత్తిని కాశయ్య, ఆంద్రా చిన్న నాగేశ్వరరావు, కనపర్తి నాగరాజు, కల్లు వెంకట నారాయణ నివాళులర్పించారు. మృతునికి తల్లి, భార్య, ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి ఉన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులో చనిపోయిన గురురాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ఫ్లోరోసిస్ బాధితులకు వీల్‌చైర్స్ పంపిణీ



**హనుమంతునిపాడు, జూన్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హనుమంతునిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న బాధితులకు వీల్‌చైర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొని బాధితులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ భార్గవి, సీహెచ్ఓ వెంకట చెన్నయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం వివాదంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

**తాళ్లూరు, జూన్ 20, ప్రభాతవార్త**



మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామానికి చెందిన దారం రమణారెడ్డి ఆయన బాబాయి కుమారుడు సురేంద్రరెడ్డిల మధ్య పొలాల భాగ పంపకంలో వివాదంలో గురువారం రాత్రి ఘర్షణ జరిగింది. దారం రమణారెడ్డికి తలకు గాయం కావడంతో దర్శి వైద్యశాలకు తరలించారు. వైద్యశాలను నుంచి అందిన సమాచారం మేరకు భాధితుని కథనం మేరకు నిందితునిపై ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆశ్రమానికి బియ్యం వితరణ చేసిన

# స్టేట్ బ్యాంక్ సిబ్బంది యూనియన్

**మార్టూరు, జూన్ 20, ప్రభాతవార్త**

స్టేట్‌బ్యాంక్ యూనియన్ మహానాయకుడు కామ్రేడ్ వై.తారకనాథ్ వర్ధంతి సందర్భంగా కొణిదెన స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్‌వారు అమ్మ ఆశ్రమంలో ప్రతి రోజు జరుగుతున్న వృద్ధుల అన్నదానానికి రైస్ బ్యాగ్‌ను అందజేశారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలు రెవెన్యూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**- సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్**



**మార్కాపురం, జూన్ 20, ప్రభాతవార్త**

ప్రజలు రెవెన్యూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ డే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ శాఖ ఎంతో చరిత్ర కలిగిందని అయినప్పటికి 90 శాతం గ్రామీణలలో రెవెన్యూ వ్యవస్థ చట్టాలపై అవగాహన లేదని అన్నారు. ఈ కారణంగా రెవెన్యూ వ్యవస్థలో కొందరు అవగాహన లోపాన్ని అవకాశంగా మలుచుకుని అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు పని చేయాలని సామాన్య ప్రజలకు సైతం రెవెన్యూ శాఖపై నమ్మకం కలిగేలా నిర్వహణకలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో రెవెన్యూ చట్టాలపై అవగాహన కల్పించే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి గడియారస్తంభం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి రెవెన్యూ చట్టాలు, సవరణలు, అధికారుల బాధ్యతలు, ప్రజలు తెలుసుకోవాల్సిన రెవెన్యూ అంశాలు తదితరాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే.చిరంజీవి, విడుదల కిరణ్, టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ, ఎం.వెంకటరెడ్డి, పలువురు విశ్రాంత తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి

**- రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి - ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి**

**- రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం - ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**మార్టూరు, జూన్ 20, ప్రభాతవార్త**

పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం దృష్టి సారించిందని ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫామ్ కంపెనీ అజంతా సోయ లిమిటెడ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఆసక్తి కనపరుస్తున్నారని, వేలాది ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్దంగా ఉన్నారని, ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆయిల్ ఫామ్ కు మంచి భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సంబంధిత ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉందన్నారు. లాభదాయక పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపుతారన్నారు. దీనికి అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహాయం, పూర్తి సహకారం అందించేందుకు సిద్దంగా ఉందని తెలిపారు. ఫ్యాక్టరీ ఏర్పడితే స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. మార్టూరు మండల ఉద్యానరైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఒక హెక్టారుకు రూ.20వేల విలువ చేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అంతే కాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టారుకు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజంతా సోయా కంపెనీ ప్రాజెక్టు హెడ్ పాశం సుధాకర్‌రెడ్డి, మేనేజర్ సర్తాజ్ భాషా, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

# 23న జరిగే యువత పోరుబాటను జయప్రదం చేయండి

**- వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అన్నా**

**మార్కాపురం, జూన్ 20, ప్రభాతవార్త**




వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ సోమవారం నిర్వహింప తలపెట్టినయువత పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వైకాపా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగు కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## యోగాన్ని పురష్కరించుకుని మండల స్థాయి

# అధికారులతో ఎంపీడీఓ సురేష్‌బాబు సమీక్ష

**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**

ఈనెల 21న 11వ ప్రపంచ యోగ డే ని పురష్కరించుకుని సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 21న శనివారం ఉదయం 6గంటల 30 నిమిషాల నుంచి ఆయా మండల స్థాయి అధికారులతో మండలంలోని ప్రతి సచివాలయం పరిధిలోని కేంద్రాల్లో యోగ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి డేటా కూడా అప్‌డేట్ చేయాలని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకారెడ్డి, వెలుగు ఏపీఎం బాబురావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, మండల పరిషత్ ఏవో శారద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సావిత్రి, పార్వతిబాయి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



Main tab page 2_2_Main tab page 2_2.qxd 6/20/2025 11:42 PM Page 1



## గురుకుల విద్యాలయంలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2025-26 విద్యా సంవత్సరానికిగాను ప్రకాశం జిల్లాలోని దర్శి ,వెలుగొండ, అర్ధవీడు, కురిచేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకులాలలో 6,7,8, 9వ తరగతులలో ఏర్పడిన ఖాళీలకు ఈనెల 25న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం దర్శి నందు ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ఉత్తీర్ణులైన వారికి కుల ధృవీకరణ పత్రముల ద్వారా వారికి కేటాయించిన కుల ప్రాతిపదికన ప్రకారం అడ్మిషన్లు చేయబడును. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రకాశం జిల్లాలోని దర్శి, వెలుగొండ, అర్ధవీడు, కురిచేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకులాలలో 5వ తరగతిలో ఏర్పడిన ఖాళీలకు తేదీ 23-06-2025 గత ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం దర్శి నందు కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్లు జరపబడుచున్నవి. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రకాశం దర్శిలోని దర్శి, వెలుగొండ, అర్ధవీడు బాలుర గురుకులాలలో జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశానికి 27-06-2025 గత ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం దర్శి నందు కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్లు జరపబడుచున్నవి. కావున అర్హులైన విద్యార్థులు తమ వివరాలతో హాజరు కావాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 8309411987 సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**



దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రభుదాసు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 21వ తేదీన చేపట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగానిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్‌వీ రమణ విద్యార్థుల చేత భుజంగాసనం, సూర్య నమస్కారాలు, పాదహస్తహాసన, వృక్షహాసన, త్రికోన హాసన యోగాసనాలు చేయించి దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, ఎల్.రమేష్, డాక్టర్ జి.వేణు, డాక్టర్ ఆర్‌సీ రెడ్డి, కే.రవీంద్ర, సీహెచ్ ప్రవీణ, ఆఫీసు నుండి సీనియర్ అసిస్టెంట్ కే.సుశీల, వి.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరణించిన వ్యక్తి తీసుకున్న రుణం చెల్లించాలని బ్యాంకు అధికారుల ఒత్తిడి

### - నగదు చెల్లించకపోతే కేసు పెడతామని బెదిరింపులు
### - ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారుల తీరిది

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**




మరణించిన వ్యక్తి తీసుకున్న రుణం చెల్లించాలని లేక పోతే కేసు పెడతామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారులు ఓ కుటుంబాన్ని బెదిరింపులకు గురి చేశారు. ఈ ఘటన దర్శిలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. దర్శి పట్టణానికి చెందిన చిలకచర్ల శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో 2016లో రూ.లక్ష వ్యక్తిగత రుణం తీసుకున్నాడు. 10 నెలల క్రితం ఆయన చనిపోయారు. దాదాపు 9 సంవత్సరాల క్రితం తీసుకున్న రుణం శ్రీనివాసరావు అనారోగ్యంతో చనిపోయారు. శ్రీనివాసరావు ఇంటికి బ్యాంకు అధికారులు వారం రోజుల క్రితం వచ్చారు. శ్రీనివాసరావు లక్ష రూపాయలు రుణం తీసుకున్నాడని, ఆ నగదు చెల్లించాలని ఆయన భార్య కుమారి ఒత్తిడి తెచ్చారు. తన భర్త రుణం తీసుకున్న విషయం గురించి చెప్పలేదని, మీరు ఎప్పుడు చెప్పలేదని తెలియని రుణం ఎలా చెల్లిస్తానని ఆమె పేర్కొన్నారు. మళ్లీ బ్యాంకు అధికారులు గురువారం వచ్చి రుణం చెల్లించకపోతే కేసులు పెడతామని బెదిరించారు. సంతకం పెట్టాలని ఆమెపై ఒత్తిడి తెచ్చారు. లేని పక్షంలో కేసులు పెట్టి పోలీసు స్టేషన్‌కు పంపుతామని ఒత్తిడికి గురి చేశారు. బ్యాంకుల ద్వారా సామాన్యులకు రుణం ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. ఇన్సూరెన్స్ ఉందో లేదో చెప్పకుండానే బ్యాంకు అధికారులు కుమారిపై ఒత్తిడి తెస్తున్నారు. రుణం తీసుకున్నారో లేదో తెలియకుండా ఏ విధంగా చెల్లిస్తారని చుట్టు పక్కల వారు చర్చించుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని డాక్టర్ లక్ష్మీ నివాసం వద్ద 31 మందికి రూ.26,01,259 ల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన అర్హులకు చెక్కులను పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మన కూటమి అభివృద్ధి ప్రభుత్వంలో దర్శి అభివృద్ధి బాధ్యత నాది - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలో శుక్రవారం హైపవర్ లైట్స్, సైడు కాలువల నిర్మాణం, అభివృద్ధి పనులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ దర్శి అభివృద్ధిలో భాగంగా నగర పాలకంగా ఉన్న దర్శి టూ గ్రేట్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసుకోగలిగం తద్వారా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రజలు కూడా మున్సిపాలిటీగా మారిన నగరాన్ని పరిసరాల పరిశుభ్రత శుభ్రత పట్ల ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్ల, డ్రైన్లు, విద్యుత్ లైట్లు, పచ్చదనం, పార్కుల అభివృద్ధి ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మన కూటమి ప్రభుత్వంలో చేసుకోగలుగుతామన్నారు. అభివృద్ధి



ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. దర్శి ప్రాంతంలో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే దిశగా రూ.100 కోట్లకు పైగా నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ప్రజల ఆశీర్వదించాలని దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు- దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ - దత్తాత్రేయ, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గం, దర్శి పట్టణంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నేటి యోగా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**టంగుటూరు టౌన్, జూన్ 20, ప్రభాతవార్త**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదేశానుసారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన అనగా నేడు ఉదయం 6గంటలకు టంగుటూరు పోలీసు స్టేషన్ ఎదురుగా యోగా కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు, ఎమ్మార్వో, ఎంపీడీఓ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర రైతు కార్యనిర్వహఖ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను, టంగుటూరు యూత్ అధ్యక్షులు ఏ.అభిషేక్, మండల, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు, ఉపాధ్యక్షులు, అధికారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టంగుటూరు గ్రామ పంచాయతీ పాలక వర్గం వారు తెలియజేశారు.

## సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ నూతన కమిటీ ఎన్నిక

**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ, మండలాల టీడీపీ పరిశీలకులు సమక్షంలో శుక్రవారం నాడు సంతనూతలపాడు నియోజవకర్గ టీడీపీ మండలాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి టౌన్ మండలాల టీడీపీ కమిటీలను ఈ మేరకు ఎన్నుకున్నారు. నాగులుప్పలపాడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులుగా తిరిగి ప్రస్తుత అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్‌ను, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వర ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. మద్దిపాడు మండల టీడీపీ అధ్యక్షులుగా మద్దిపాడు మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరరావును, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులుగా ప్రస్తుత అధ్యక్షులు మద్దినేని హరిబాబును, మండల టీడీపీ గౌరవ అధ్యక్షులుగా అబ్బూరి శ్రీనివాసరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి వెంకట సురేష్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీమకుర్తి మండల టీడీపీ అధ్యక్షులుగా ప్రస్తుత టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావును, మండల టీడీపీ గౌరవ అధ్యక్షులుగా కూనంనేని లోకేష్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఇస్తర్ల ఏడుకొండలను ఎన్నుకున్నారు. చీమకుర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులుగా ముప్పూరి చలమయ్య, టీడీపీ ప్రధాన కార్యదర్శిగా అవనిగడ్డ శేషయ్యలను ఎన్నుకున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సలహాదారులుగా మద్దిపాడు మండల మాజీ అధ్యక్షులు మండవ జయంతిబాబు, చీమకుర్తిపట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావులను ఈ మేరకు ఎన్నుకున్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ టీడీపీ ఎన్నిక సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ కార్యదర్శి అడకాస్వాములు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి, చీమకుర్తి టౌన్ పరిశీలకులు నక్కల రాఘవ, నాగినేని రామకృష్ణ, కొండగుంట శ్రీహరి, కర్రి శ్రీనివాస్, వడ్లమూడి సాంబయ్య, మండలాల క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జీలు, ముఖ్య నాయకులు ఈ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు తల్లికి వందనం పథకానికి కేటాయించడం సరైంది కాదు

### - వెనక్కి తిరిగి కేటాయించి యువతీ, యువకులకు బ్యాంకు సంబంధం లేని రుణాలు ఇవ్వాలి
### - తల్లికి వందనం చిన్న ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలి
### - మండల సీపీఎం కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు

**ముండ్లమూరు, జూన్ 20, ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నెలకు రూ.25వేల లోపు ఆదాయం ఉండే వారందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించారు. అయితే కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తల్లికి వందనం అమలు చేస్తున్నామని ప్రకటించి అనేక మంది తల్లులకు అకౌంట్స్‌లో రూ.13వేలు చొప్పున వేశారు. అయితే ఈ పథకానికి ఎస్సీ కార్పొరేషన్ నిధులు కేటాయించడం సరైంది కాదని అన్నారు. ఈ నిధులు వెనక్కి కేటాయించి చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న యువతీ, యువకులకు బ్యాంకుతో సంబంధం లేని రుణాలు ఇచ్చి స్కిల్‌తో కూడిన శిక్షణ ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలో పారిశుధ్య కార్మికులకు ఇస్తామని చెప్పినప్పటికి ట్రాక్ ఓపెన్ కావడం లేదని నిరాకరిస్తున్నారు. అతి తక్కువ ఆదాయాలు వస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, స్కీమ్ వర్కర్లకు, మున్సిపల్ కార్మికులకు తదితర ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో వారికి అమలు చేయడం లేదు. కేవలం సీఎఫ్‌ఎంఎస్‌లు వేతనాలు తీసుకున్నంత మాత్రాన వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదు. వీరిలో ఎక్కువ మంది దళిత గిరిజన బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. అనేక మందికి రూ.10వేలు అంతకన్నా తక్కువ వేతనం వచ్చేవారే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.25వేలు వస్తున్నాయి. అంగన్‌వాడీ వర్కరు రూ.11,500, హెల్పరు రూ.7వేలు, ఆశాలకు రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగులనే విధానాన్ని తొలగించి గ్రామాలలో రూ.20వేలు, పట్టణాల్లో నెలకు రూ.25వేలు లోపు ఆదాయం వచ్చే వారందరికి తల్లికి వందనం పథకం అమలు చేయాలని కోరారు. జీవోలో పేర్కొన్న విధంగా పారిశుధ్య కార్మికులకు వెంటనే తల్లికి వందనం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కంచర్ల రామయ్య మృతికి నివాళులర్పించిన గొట్టిపాటి

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**



ఈనాడు రామయ్యగా ప్రసిద్ధులైన ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్టు కంచర్ల రామయ్య నిన్న మృతి చెందగా శుక్రవారం కందుకూరులోని వారి స్వగ్రామంనకు వెళ్లి రామయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



శుక్రవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్ నందు ఆళ్ల బాలాజీ కుమారుని పంచల వేడుకల్లో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని కాపు







కళ్యాణ మండపం నందు మొగళ్ళూరి బాలాజీ కుమారుని పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. కందుకూరు నందు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ కంచర్ల రామయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## జేవీవీ జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు కనిగిరి నియోజకవర్గం పామూరులో జూన్22వ తేదీన ఆదివారం జరగనున్నట్లు జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గోడ పత్రికను కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక 37 సంవత్సరాల నుంచి ఆరోగ్య రంగంలో విద్యా రంగంలో సైన్స్ రంగంలో విశేష సేవలు అందించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, డాక్టర్ ఆయేషా, డాక్టర్ కేటీసీ పాపారాయుడు, షేక్ గయాజ్ భాష మాట్లాడుతూ పామూరులో జూన్22 మయూరి ఫంక్షన్ హాల్‌లో జరగనున్న జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కనిగిరిలో విత్తన దుకాణాలపై విస్తృత తనిఖీలు

**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని విత్తన దుకాణాలపై వ్యవసాయశాఖ అధికారులు గురువారం వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులాద్దీన్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాసవి ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ మర్చంట్, సారధి ఎంటర్‌ప్రైజెస్, శ్రీలక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ వంటి దుకాణాల్లో ఎరువులు, విత్తనాల స్టాక్, లైసెన్సులు, బిల్లులు రిజిస్టర్లు, కంపెనీ ఇన్వాయిసులు, నాణ్యత సర్టిఫికేట్లు పరిశీలించారు. సజ్జ, పెసర విత్తనాల నమూనాలను సేకరించి మొలకశాతం, నీటి శాతం, నాణ్యత కోసం ల్యాబ్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయశాఖ మండల అధికారి షేక్ జైనులాద్దీన్ నేతృత్వంలో ఈ తనిఖీలు కొనసాగాయి. ఈ సందర్భంగా రైతులకు కీలక సూచనలు చేశారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, షాపులు బిల్లులు ఇవ్వకుండా అమ్మినట్లు తెలిసినట్లయితే మండల వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి సరైన లైసెన్సులు లేకుండా వ్యాపారం చేసే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నకిలీ విత్తనాల భారిన పడకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

## శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఉపయోగం

### - ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి
### - అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ట్రయల్ రన్

**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**



జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం యోగా ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, డీఎల్‌డీఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది శారీరక ఆరోగ్యానికి తోడు మానసిక స్థైర్యాన్ని కలిగించేదిగా మారింది. రోజువారీ జీవనశైలిలో యోగా భాగంగా ఉంటే సానుకూల మార్పులు వస్తాయి. యోగా మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగా శిక్షణతో ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతుందని వారు తెలిపారు. ట్రయల్ రన్‌లో అధికారులు, కూటమి శ్రేణులు, విద్యార్థులు పాల్గొని శిక్షకులు గురుస్వామిరెడ్డి పర్యవేక్షణలో యోగాసనాలు నిర్వహించారు. వివిధ యోగా భంగిమలతో మానసిక ప్రశాంతతను పొందేలా పాల్గొన్నారు.

## రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

### - తహశీల్దార్ ప్రవీణ్ కుమార్

**నాగులుప్పలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ తల్లికి వందనం పథకాలు అమలు చేయు సమయంలో భూములు రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో కొంత మంది రైతులు జాయింట్ ఎల్పిఎంగా నమోదు కావడంతో ఆ రైతులు నష్టపోకుండా ఉండటానికి ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించిందని ఈ నెల 30లోపు ఆయా సచివాలయాల్లో వారి వద్దనే డాక్యుమెంట్లు దరఖాస్తు చేసుకున్న యెడల సర్వే అధికారులు జాయింట్ ఎల్పిజీయం నుండి భూములను విడగొట్టి సింగిల్ ఎల్పి అములుగా నిర్ధారిస్తారని వారికి ప్రభుత్వ పథకాలు అమలు జరిగే విధంగా చేయడం జరుగుతుందని తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ రైతులకు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నాగులుప్పలపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనోజ్‌కుమార్

**నాగులుప్పలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తిరిగి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన మనోజ్ కుమార్‌తో పాటు ప్రధాన కార్యదర్శిగా కాకర్ల లక్ష్మీ వరప్రసాద్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. శుక్రవారం నాడు స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఏకగ్రీవంగా మనోజ్ కుమార్ ఎన్నిక కావడంతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను సన్మానించారు. పరిశీలకులుగా నక్కల రాఘవులుతో పాటు అడకా స్వాములు, దేశం నేతలతో పాటు క్లస్టర్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

## మనోజ్‌ను అభినందించిన సుచరిత

**నాగులుప్పలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



